# అహుడా పరిధిలోని అనధికార అక్రమ లేఅవుట్లు మరియు ప్లాట్లు క్రమబద్ధీకరణకు (LRS) అవకాశము

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్. నెం. **10 MA & UD (M)** డిపార్ట్‌మెంటు తేది 8-01-2020 నందు అనంతపురము - హిందూపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ **(AHUDA)** పరిధిలో వున్న అనంతపురము మున్సిపల్ కార్పోరేషన్, ధర్మవరం, హిందూపురము మున్సిపాలటీలు మరియు గ్రామ పంచాయితీలో గల అనధికార అక్రమ లేఅవుట్లు మరియు ప్లాట్లు క్రమబద్ధీకరణకు **(LRS)** అవకాశము కల్పించబడినది.
- పైన తెల్పిన ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు అనధికార అక్రమ లేఅవుట్లలో కొన్న ప్లాట్లు యజమానులు అందరూ జి.ఓ. వెలువడిన తేది నుండి <u>90 రోజుల లోపల క్రమబద్ధీకరణ</u> చేసుకొనవచ్చును.
- 31-08-2019 తేది లోపల అనధికార లేఅవుట్ల నందు రిజిస్ట్రేషన్ చేసుకొన్న ప్లాట్లకు మాత్రమే వర్తించును.
- మాస్టర్ ప్లాను రోడ్డులో ఉన్న పాట్లు ఓపన్‌స్పేస్, నీటిపరివాహక ప్రాంతములు, రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్‌లో ఉన్న ప్లాట్లకు ఈ స్కీము వర్తించదు.
- కోర్టు వివాదము, టైటిల్‌పై వివాదము ప్రభుత్వభూములలో ఉన్న ప్లాట్లకు కూడా ఈ స్కీము వర్తించదు.
- అర్జీదారులు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే క్రింది తెల్పిన వాటిని అప్‌లోడ్ చేస్తూ క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకొనవలెను.
- ఎ) ప్లాటు కొన్నట్లు ధృవీకరించు రిజిస్ట్రేషన్ పత్రములు మరియు లింకు డాక్యుమెంట్స్

  బి). **E.C** సి) సైట్‌ప్లాను

  డి). టోపోస్కెచ్ ఇ). లోకేషన్ ప్లాన్

  ఎఫ్). ల్యాండ్ కన్‌వర్షన్ సర్టిఫికెట్ (2-1-2006 ముందు రిజిస్ట్రేషన్ చేసుకొన్న వాటికి తప్ప)

  జి). ఇన్‌డెమ్‌నిటి బాండు.

  హెచ్). రోడ్డు విస్తర్ణకొరకు సంబంధించిన ప్రమాణిక ఫారమ్‌లో సమ్మతి ఇవ్వవలెను.

  ఇంకా ఇతర సంబంధిత పత్రములు.
- అనధికార లేఅవుట్లు యందు అమ్మకుండా మిగిలిపోయిన కొన్నిప్లాట్లు డెవలపర్ / భూ యజమాని వద్ద ఉన్నచో, అందులో 14% ఓపెన్‌స్పేస్ క్రింద గ్రామపంచాయితీ వారికి రిజిస్ట్రేషన్ గిఫ్ట్‌డీడ్ ద్వారా స్వాధీనపరచవలెను.

- అనధికార లేఅవుట్లు, ప్లాట్లు క్రమబద్ధీకరించుటకు నిర్దేశించిన పీనలైజేషన్ ఛార్జీలు, కన్వర్షన్ ఛార్జీలు మరియు ఓపన్‌స్పేస్ వదలని వాటికి ఓపెన్‌స్పేస్ ఛార్జీలు ప్లాటు సైజును బట్టి వసూలు చేయబడును.
- అర్జీదారుడు 50% పీనలైజేసన్ చార్జీలు అర్జీతో పాటు చెల్లించవలెను. అటువంటి చెల్లింపు రూ. 10,000/-లు తక్కువ కాకుండా వుండును.
- అర్జీదారు ప్రభుత్వ నోటిఫికేషన్ వెలువడిన 45 రోజుల లోపల పీనలైజేషన్ ఛార్జీలు పూర్తిగా చెల్లించిన, మొత్తములో 10% ప్రోత్సాహకము ఇవ్వబడును.
- అర్జీదారు ప్రభుత్వ నోటిఫికేషన్ వెలువడిన 45 రోజులు తరువాత మరియు 90 రోజులు లోపల పీనలైజేషన్ ఛార్జీలు చెల్లించిన, మొత్తములో 5% ప్రోత్సాహకము ఇవ్వబడును.
- ఈ ప్రోత్సాహకము ఓపెన్ స్పేస్ మరియు కన్‌వర్షన్ ఛార్జీలకు వర్తించదు.
- అనధికార లేఅవుట్ల నందు 31-08-2019 ముందు కొన్న ప్లాట్ల యజమానులు ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు 3 నెలల లోపల క్రమబద్ధీకరణ చేసుకొనవలెను. అట్లు చేసుకొనలేకపోతే అలాంటి ప్లాట్లను చట్టవిరుద్ధంగా భావించి వాటిపై పెనాల్టీ వేయబడును. మరియు అలాంటి ప్లాట్లకు విద్యుత్ సౌకర్యము, నీటికొళాయి, డ్రైనేజ్, బ్యాంక్‌లోను సౌకర్యములు కల్పించబడవు మరియు వాటిని తిరిగి అమ్ముకొనుటకు రిజిస్ట్రేషన్ చేయబడవు మరియు బిల్డింగ్ అప్రూవల్ ఇవ్వబడదు.
- అక్రమ లేఅవుట్లు, ప్లాట్లు క్రమద్ధీకరణ ప్రభుత్వ నియమనిబంధనలకు లోబడి మాత్రమే చేయబడును.
- అక్రమ లేఅవుట్లు, ప్లాట్లు క్రమబద్ధీకరణకు సంబంధించిన పూర్తి వివరములు ప్రభుత్వ ఉత్తర్వులు **G.O.Ms No.10 MA&UD (M)** డిపార్ట్‌మెంటు తేది 8-01-2020 అహుడా వెబ్‌సైట్ **"www.ahuda.org"** నందు ఉంచబడినది.

**సంప్రదించవలసిన చిరునామా**


# అనంతపురము - హిందూపురం పట్టణాభివృద్ధి సంస్థ (అహుడా)

**జాయింట్ కలెక్టరు వారి బంగ్లా దగ్గర, అనంతపురము.**

**సెల్ : 9381915694 - 9381915695 - 9381915698**

**మరియు 9381915697**